## క్లుప్తంగా

### విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

గూడూరు రూరల్ : పాఠశాల స్థాయిలో ప్రేరణ ఉత్సవం కార్యక్రమంలో భాగంగా విందూరు జెడ్పీ ఉన్నత పాఠశాల, బాలికల జూనియర్ కళాశాలలో గురువారం వికసిత్ భారత్ అనే అంశంపై పౌరశాస్త్ర అధ్యాపకులు ప్రవీణ్ గురు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకట నాగమల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

### శ్మశానవాటిక అభివృద్ధికి కృషి



స్వర్గధామం కమిటీకి చెక్కు అందజేస్తున్న సంపూర్ణమ్మ

కోట : మండల కేంద్రమైన కోటలో ఉన్న హిందూ శ్మశానవాటికను దాతల సహకారంతో అభివృద్ధి చేస్తున్నట్లు స్వర్గధామం కమిటీ అధ్యక్షుడు జమ్మి ప్రసాద్ తెలిపారు. ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ పసుపులేటి కిషోర్ తన తండ్రి మనోహర్ వర్ధంతి సందర్భంగా గురువారం పసుపులేటి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దహన సంస్కారాలను వీక్షించేందుకు గ్యాలరీ నిర్మాణానికి రూ.2 లక్షలు విరాళం ఇచ్చారు. ట్రస్ట్ అధ్యక్షురాలు సంపూర్ణమ్మ చెక్కు అందజేశారు. స్వర్గధామం కమిటీ సభ్యులు శివకుమార్, వంశీక్రిష్ణ, భోగేశ్వరరావు, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

### భక్తులకు మంచినీరు, మజ్జిగ పంపిణీ



ప్రసాదాలు పంపిణీ చేస్తున్న నవనీతం ప్రతినిధులు

చిల్లకూరు : తూర్పుకనుపూరులో జరుగుతున్న ముత్యాలమ్మ జాతరకు వచ్చిన భక్తులకు గురువారం ఈదులవారిపాళెంలోని నవనీత పబ్లిక్ స్కూల్ యాజమాన్యం, నవయుగ సంస్థల ప్రతినిధులు ప్రసాదాలు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అలాగే రేస్ పబ్లిక్ స్కూల్ అధినేత బాలచెన్నయ్య 5 వేల మజ్జిగ, వాటర్ ప్యాకెట్లు అందజేశారు. గూడూరు జెడ్పీటీసీ ఊటుకూరు యామిని, జగనన్న సేవా సమితి అధ్యక్షుడు ఊటుకూరు మహేంద్రరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ, వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఆలయ ఈవో నవీన్‌కుమార్, నవయు గ సంస్థ మేనేజర్ హర్షారెడ్డి పాల్గొన్నారు.

### గుండెపోటుతో మర్లపూడి సీఆర్పీ మృతి



సీఆర్పీ కవిత(ఫైల్)

సైదాపురం: మండలంలోని మర్లపూడి కాంప్లెక్స్ ప రిధిలో సీఆర్పీగా పని చేస్తున్న ఏ కవిత బుధవా రం అర్ధరాత్రి మృతి చెందారు. ఆమెకు భర్త, కు మారుడు ఉన్నారు. రోజు లాగే విధులు నిర్వహించుకుని బుధవారం స్వగ్రామం కోమటిగుంట రాజుపాళెం చేరుకున్నారు. గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

### టీడీపీ వేధింపులతో వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా

కోట: ప్రజలకు సేవ చేస్తున్న తమపై టీడీపీ నాయకులు నిందలు వేయడం దారుణమని పలువురు వలంటీర్లు వాపోయారు. కోట మండలంలోని 25 మంది వలంటీర్లు గురువారం మూకుమ్మడి రాజీనామా చేశారు. వారు తమ రాజీనామాలను ఎంపీడీవో శంకరయ్యకు అందజేశారు. వారు మాట్లాడుతూ కష్టనష్టాలకు ఓర్చి గౌరవ వేతనంతో ప్రజలకు సేవ చేస్తున్నామన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రజల్లోనే ఉండి వారికి సేవలు అందించినట్టు గుర్తు చేశారు. ఇప్పుడు చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్‌తోపాటు ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు తమపై తప్పుడు ఆరోపణలు చేస్తూ వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదేళ్లుగా తమ పరిధిలోని వృద్ధులకు ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు ఇచ్చామని, ఆ సమయంలో వారు చూపే ఆప్యాయత తమకు కొండంత సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఇప్పుడు వారు పింఛను తీసుకునేందుకు ఎండలో పడుతున్న కష్టాలను చూసి బాధ కలుగుతోందన్నారు. తమను అవమానిస్తూ మాట్లాడుతున్న రాజకీయ నాయకులకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. కోటలో ఉన్న 48 మంది వలంటీర్లకు గాను 25 మంది రాజీనామా చేసినట్లు తెలిపారు.

### చిన్నారులకు వసతులు కల్పించాలి

రాపూరు: వేసవిలో అంగనవాడీ కేంద్రాల్లో చిన్నారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఐసీడీఎస్ పీడీ హేనసుజన్ తెలిపారు. ఆమె గురువారం పలు అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందజేయాలని సూచించారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా చూడాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. కోటురుపాడు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం వద్దనున్న ఆక్రమణకు గురైన మంచినీటి బోరును పరిశీలించారు. ఆ భూమిని సర్వే చేయాలని రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్‌ను కోరారు. అంగన్‌వాడీ స్థలాలను ఆక్రమించకుండా ప్రహరీ గోడలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఐసీడీఎస్ సీడీపీవో సునంద, సూపర్‌వైజర్ శారద, డీటీ సురేఖ పాల్గొన్నారు.

నాయుడుపేట వద్ద ఏర్పాటుచేసిన మేమంతా సిద్ధం సభకు హాజరైన అభిమానులు, పార్టీ కార్యకర్తలు, నాయకులకు అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి





ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌తో డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఎమ్మెల్యే కిలివేటి

# గుండెల నిండా.. అభిమానం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం నాయుడుపేట సమీపంలోని నరసారెడ్డి కండ్రిగ వద్ద నిర్వహించిన మేమంతా సిద్ధం సభకు జనం పోటెత్తారు. అంతకుముందు సీఎంకు చిల్లకూరు జాతీయ రహదారిపై ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఘన స్వాగతం పలికారు. అలాగే నాయుడుపేట గోమతి సర్కిల్‌లో కిలివేటి సారథ్యంలో క్రేన్ సహాయంతో భారీ గజమాలను వేశారు. ట్రాన్స్‌జెండర్లు గుమ్మడికాయలతో దిష్టి తీసి ఆశీర్వదించారు. నెలబల్లి క్రాస్ రోడ్డు వద్ద క్రేన్‌తో భారీ గజమాల వేసి, పూల వర్షం కురిపించారు. సభ ముగించుకుని నెల్లూరు సమీపంలోని చింతారెడ్డిపాళెం వద్ద బస చేసేందుకు బయలుదేరిన సీఎంకు గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. గూడూరు బైపాస్ సర్కిల్‌లో యద్దల నరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో పండ్లతో చేసిన భారీ గజమాలను క్రేన్ సాయంతో సీఎంకు వేశారు. అక్కడ సీఎం జగన్ గూడూరు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థులు మేరిగ మురళీధర్, నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని ప్రజలకు పరిచయం చేశారు.

– పెళ్లకూరు/నాయుడుపేట టౌన్/గూడూరు రూరల్




ముఖ్యమంత్రికి చిత్ర పటాన్ని అందజేస్తున్న ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యేలు కిలివేటి, బియ్యపు



ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన వెంకటగిరి, సూళ్లూరుపేట, నాయుడుపేటకు చెందిన నాయకులు

# మేము సైతం సిద్ధం

ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా బస్సు యాత్ర చేపట్టారు. గురువారం నాయుడుపేట సమీపంలోని నరసారెడ్డికండ్రిగ వద్ద మేమంతా సిద్ధం సభ నిర్వహించారు. తమ అభిమాన నాయకుడి కోసం సూళ్లూరుపేట, గూడూరు, వెంకటగిరి నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో మేము సైతం అంటూ స్వచ్ఛందంగా తరలివెళ్లారు.



కోట: సీఎం సభకు బయలుదేరిన నాయకులు, కార్యకర్తలు



డీవీ సత్రం నుంచి సిద్ధం సభకు వెళుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

**ఓజిలి నుంచి..**

ఓజిలి: నాయుడుపేట సమీపంలోని నరసారెడ్డికండ్రిగ వద్ద నిర్వహించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేమంతా సిద్ధం సభకు మండలం నుంచి వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాదర్తి హరనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో 100 బస్సుల్లో కార్యకర్తలు తరలివెళ్లారు. జెడ్పీటీసీ రవీంద్రరాజు, నాయకులు దేశిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, ఖాదర్‌బాషా, ఉచ్చూరు హరనాథ్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, బాబురెడ్డి, ముమ్మడి సుబ్బారావుయాదవ్, ప్రవీణ, రాజారామిరెడ్డి, వెంకటసుబ్బరాజు, రఘురామరాజు పాల్గొన్నారు.

**సూళ్లూరుపేట రూరల్ నుంచి...**

సూళ్లూరుపేట రూరల్ : సూళ్లూరుపేట మండలం నుంచి ఎంపీపీ అల్లూరు అనీల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గోపాల్‌రెడ్డి పాళెం, కేసీఎస్‌గుంట తదితరల గ్రామాల నుంచి పార్టీ కార్యదర్శి బాబురెడ్డి సహా వెయ్యి మందికి పైగా కార్యకర్తలు వెళ్లారు.

**దొరవారిసత్రం నుంచి..**

దొరవారిసత్రం: సీఎం జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం సభకు మండలంలోని డీవీ సత్రం, నెలబల్లి ప్రాంతాల నుంచి వైఎస్సార్ మండల కన్వీనర్ ఈశ్వరవాక శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు వాహనాలు, బస్సుల్లో వెళ్లారు. నాయకులు మునస్వామినాయుడు, రమణారెడ్డి, సురేష్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, ప్రసాద్‌నాయుడు, బాబురెడ్డి, రమేష్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, పురుషోత్తం, కృష్ణయ్య, మణి, అనిల్‌కుమార్, ప్రభాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రమణయ్య, తిరుపాల్, బాబు, రాహుల్‌రెడ్డి, బాలరాజు, రామయ్య పాల్గొన్నారు.

**కోట నుంచి..**

కోట: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యానగర్ నుంచి పలు వాహనాల్లో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా తరలివెళ్లారు. పార్టీ మండల కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, నాగూర్‌రెడ్డి, రమణారెడ్డి, రామచంద్రారెడ్డి, రాధాక్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.

**దక్కిలి నుంచి..**

దక్కిలి: సీఎం జగన్ మేమంతా సిద్ధం సభకు నాయకులు, కార్యకర్తలు మండలం నుంచి బస్సులు, కార్లలో పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. పార్టీ మండల కన్వీనర్ పెట్లూరు జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

**బాలాయపల్లి నుంచి..**

బాలాయపల్లి:(దక్కిలి) మండలంలోని 24 గ్రామ పంచాయతీల నుంచి ఎంపీటీసీలు, సర్పంచుల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు బస్సులు, కార్లు, సొంత వాహనాల్లో తరలివెళ్లారు.

**సైదాపురం నుంచి..**

సైదాపురం: సీఎం జగన్ నాయుడుపేట వద్ద నిర్వహించిన మేమంతా సిద్ధం సభకు మండలం నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు గురువారం పార్టీ మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్ యాదవ్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి గుంటమడుగు శ్రీనివాసులు రాజు, సొసైటీ అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.

**రాపూరు నుంచి..**

రాపూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గు రువారం నాయుడుపేటలో నిర్వహించిన మేమంతా సిద్ధం సభకు రాపూరు మండలం నుంచి భారీగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు 40 బస్సులు, 20 కార్లల్లో బయలుదేరివెళ్లారు. మండల కన్వీనర్ పాపకన్ను దయాకర్‌రె డ్డి, జేసీఎస్ కన్వీనర్ లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొన్నారు.



సైదాపురం: సిద్ధం సభకు వెళుతున్న నేతలు



రాపూరు నుంచి వెళుతున్న వైఎస్సార్‌సీపీ నేతలు



సూళ్లూరుపేట రూరల్ : సీఎం సభకు తరలిన నాయకులు



దొరవారిసత్రం : అక్కరపాక నుంచి బయలుదేరిన మహిళలు, నాయకులు



దక్కిలి: మేమంతా సిద్ధ సభకు బయలుదేరిన కార్యకర్తలు



ఓజిలి: మానమాల నుంచి వెళుతున్న వైఎస్సార్‌సీపీ నేతలు

# వృద్ధులకు తప్పని పింఛను కష్టాలు

సామాజిక పింఛను పంపిణీని ఇంటి వద్ద కాకుండా సచివాలయాల వద్ద చేపట్టడంతో లబ్ధిదారులకు తిప్పలు తప్పలేదు. ఎండలు మండిపోతున్నా ఆఫీసుల వద్ద పడిగాపులు పడాల్సి వచ్చింది. ఐదేళ్లు ఇబ్బంది లేకుండా ఇంటి వద్దే పింఛను తీసుకున్నామని, ఇప్పుడు మాకు ఈ తిప్పలు ఎందుకు స్వామీ అంటూ వారు ఇందుకు కారణమైన చంద్రబాబుపై దుమ్మెత్తి పోశారు. ఉసురు తప్పక తగులుతుందని శాపనార్థాలు పెట్టారు.

– గూడూరు రూరల్/ఓజిలి

### మమ్మల్ని ఇబ్బంది పెడితే ఏమొస్తుంది



పోయిన నెల వరకు వలంటీర్ ఇంటి వద్దకే వచ్చి ఒకటో తేదీ ఉదయమే పింఛను ఇచ్చేవాడు. ఈ నెల మూడు రోజుల నుంచి సచివాలయం వద్ద వేచి చూస్తున్నాను. చంద్రబాబు హయాంలోలా కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి. మాలాంటి వాళ్లను ఇబ్బంది పెడితే చంద్రబాబుకు ఏమొస్తుంది.

– గుండాల వెంకటసుబ్బయ్య, ఓజిలి

### కష్టమైనా తప్పడం లేదు



ఐదేళ్లు ఒకటో తేదీన వలంటీర్ ఇంటికి వచ్చి పింఛను అందజేసేవాడు. ఇప్పుడు గ్రామానికి 2 మైళ్ల దూరంలో ఉన్న సచివాలయం వద్దకు వెళ్లి పింఛను తీసుకోవాలని చెప్పారు. నేను నడవలేను. కష్టమైనా తప్పడం లేదు. ఎలాగోలా వెళ్లాల్సిందే కదా. మాలాంటి వాళ్లను చంద్రబాబు ఇలా ఇబ్బంది పెట్టడం తగదు.

– తిరుమలశెట్టి శైలజ, పారిచెర్లవారిపాళెం, చిల్లకూరు

### బైక్ ఢీకొని వ్యక్తి మృతి

చిల్లకూరు : మండలంలోని ముత్యాలపాడు సమీపంలో గురువారం బైక్ ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. పారిచెర్లవారిపాళెం గ్రామానికి చెందిన మురళి(52) గురువారం బైక్‌పై గూడూరు వెళ్లి పనులు ముగించుకుని ఇంటికి బయలుదేరాడు. ముత్యాలపాడు సమీపంలో ఇద్దరు వ్యక్తులు బైక్‌లో ముత్యాలమ్మ జాతర నుంచి వస్తూ మురళి బైక్‌ను ఢీకొన్నారు. తీవ్రంగా గాయపడిన మురళి అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### కండలేరులో 8.028 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో గురువారం నాటికి 8.028 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 250 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, లోలెవల్ కాలువకు 10 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.